సాక్షి
కామారెడ్డి
సోమవారం। 15। మే। 2023



**వంట చేయాలంటే తంటా**
పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు వంట గదులు నిర్మించి ఇవ్వాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు కోరుతున్నారు.
- 9లో ▸



**క్రీడలకు దూరంగా ప్రాంగణాలు**
గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాల్లో వసతులు కల్పించకపోవడంతో క్రీడాకారులు నిరాసక్తత వ్యక్తం చేస్తున్నారు.
- 9లో ▸




**వాతావరణం**
ఉదయం నుంచే సూర్యప్రతాపం పెరుగుతుంది. ఉక్కపోతగా ఉంటుంది. వడగాలులు వీస్తాయి. సాయంత్రం ఆకాశం చల్లబడుతుంది.

## న్యూస్‌రీల్

### తల్లి ప్రేమ వెలకట్టలేనిది

• స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి



బాన్సువాడ : తల్లిని మించిన దైవం మరొకటి లేదని, ప్రపంచంలో తల్లి ప్రేమ వెలకట్టలేనిదని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మాతృ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లో దివంగత పాపమ్మ రాజిరెడ్డి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. నిస్వార్థంగా ప్రేమని పంచేది కేవలం తల్లి మాత్రమేనన్నారు. ప్రతిఒక్కరికి మాతృదినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. మనిషి జీవితంలో మొదటగా తల్లి ప్రేమనే దక్కుతుందన్నారు. తండ్రికి బాధ్యత ఉంటే అమ్మ మాత్రం భరోసా ఇస్తుందని పేర్కొన్నారు.

### మలేషియా జైలు నుంచి విడిపించాలని వినతి



పెర్కిట్(ఆర్మూర్): విజిట్ వీసాపై వెళ్లి మలేషియా జైలులో శిక్షణ అనుభవిస్తున్న కామారెడ్డి జిల్లా షాబ్దిపూర్‌కు చెందిన బదావత్ గణేశ్‌ను విడిపించి స్వదేశానికి తీసుకురావాలని వారి కుటుంబ సభ్యులు ఆదివారం ప్రవాస భారతీయ హక్కుల సంక్షేమ వేదిక అధ్యక్షుడు కోటపాటి నర్సింహానాయుడును కలిసి విన్నవించారు. వెంటనే స్పందించిన కోటపాటి అక్కడి తెలుగు అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్, ఎంబసీ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి గణేశ్‌ను స్వదేశానికి క్షేమంగా పంపాలని కోరారు. ఆయనకు కలిసిన వారిలో బాధితుడి భార్య నిహారిక, రవీందర్, కళ్యాణ్, మోహన్ తదితరులున్నారు.

### 20వ రోజుకు చేరిన నిరసన దీక్షలు



భిక్కనూరు : ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా కాచాపూర్ గ్రామస్తులు చేస్తున్న నిరసన దీక్షలు ఆదివారం నాటికి 20వ రోజుకు చేరుకున్నాయి. ప్రజాప్రతినిధులకు, కలెక్టర్‌కు ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ విడుదల చేసే వ్యర్థ పదార్థాల గురించి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ యాజమాన్యంపై చర్యలు తీసుకుని పర్యావరణ పరిరక్షణకు వేగవంతంగా పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగిన దీక్షలో కూర్చున్న వారికి పలువురు సంఘీభావం తెలిపారు.

### సప్లిమెంటరీ పరీక్ష ఫీజులు చెల్లించాలి

రామారెడ్డి(ఎల్లారెడ్డి) : ప్రభుత్వ జూనియర్ కళాశాల రామారెడ్డి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలకు సంబంధించిన పరీక్ష ఫీజు చెల్లింపు చివరి తేదీ ఈనెల 16తో ముగుస్తుందని రామారెడ్డి కళాశాల ప్రిన్స్‌పాల్ మధు శ్రీవాత్సవ ఒక ప్రకటనలో తెలిపారు. రీకౌటింగ్‌కు, రీవెరిఫికేషన్‌కు కూడా చివరి తేదీ ఈనెల 16వ తేదీ అని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యాసంవత్సరం నష్టపోకుండా ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఎల్లారెడ్డి : వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై గణేశ్ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డిలో వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించడం, ఇన్సూరెన్సు చేయించడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనం బయటకు తీయడం, రాంగ్‌రూట్‌లో ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని ఆయన వాహనదారులకు సూచించారు.

## తాళం వేశారో
# ఇల్లు గుల్లే..



జిల్లా కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో దొంగల అలజడి కనిపిస్తుంది. తాళం వేసిన ఇళ్లు, ఆలయాలను టార్గెట్ చేస్తూ వరుస చోరీలకు పాల్పడుతున్నారు. వారం రోజుల వ్యవధిలో క్రమం తప్పకుండా చోరీ ఘటనలు వెలుగు చూస్తున్నాయి. చుట్టు పక్కల రాష్ట్రాలకు చెందిన దొంగల ముఠాల కదిలికలు ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

• కామారెడ్డి ప్రాంతంలో దొంగల సంచారం..!
• తాళం వేసిన ఇళ్లు, ఆలయాలే టార్గెట్
• అప్రమత్తంగా ఉండాలని పోలీసుల సూచన

కామారెడ్డి క్రైం : జిల్లా కేంద్రంతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో దొంగతనాల ఘటనలు క్రమం తప్పకుండా వెలుగుచూస్తున్నాయి. నాలుగు రోజుల క్రితం అశోక్ నగర్ కాలనీలోని ఎక్సైజ్ కార్యాలయం సమీపంలో రెండిళ్లలో దొంగలు పడి నగదు, బంగారం అపహరించారు. దగ్గర్లోని సీసీ కెమెరాలో ఒకే దుండగుడు కనిపించాడు. కానీ ఇది మహారాష్ట్ర ముఠా పనే కావచ్చని భావిస్తున్నారు. వారం రోజుల క్రితం లిటిల్ స్కాలర్స్ పాఠశాల ప్రాంతంలో ఓ తాళం వేసిన ఇంట్లో దొంగలు పడ్డారు. బంగారం, నగదు అపహరించారు. రెండు బైకుల మీద నలుగురు వ్యక్తులు వచ్చి తాళం పగలగొట్టి చోరీకి పాల్పడినట్లు సీసీ ఫుటేజీల్లో నమోదైంది. దర్జాగా వారు హైదరాబాద్ వైపు వెళ్లినట్లు తెలుస్తోంది. కామారెడ్డికి సమీపంలోని టేక్రియాల్ స్టేజ్ వద్ద జాతీయ రహదారి పక్కనే ఉన్న శివాలయంలో హుండీని కొల్లగొట్టారు. అంతేకాకుండా పక్కనే ఉన్న ఓ సిమెంట్ పలకల దుకాణం కార్యాలయం తాళం పగలగొట్టి చోరీకి యత్నించారు. ఇవే కాకుండా ఏప్రిల్ 30న నిజాంసాగర్ మండలం మహ్మద్‌నగర్ బస్టాండ్ ప్రాంతంలోని కిరాణా దుకాణాల్లో గుర్తుతెలియని ఇద్దరు దుండగులు చోరీలకు యత్నించారు. కిరాణా దుకాణాల షట్టర్లను ధ్వంసం చేశారు. ఓ యువకుడి దగ్గర ఉన్న నగదు, సెల్ ఫోన్లను దోచుకోవడం కోసం ఏకంగా హత్యాయత్నానికి ఒడిగట్టారు గుర్తుతెలియని దుండగులు. బీర్కూర్ చెరువు కట్ట దగ్గర వారం రోజుల క్రితం ఈ ఘటన వెలుగు చూసింది. యువకుడి గొంతు కోసి రూ.4 వేల నగదు, మొబైల్ ఎత్తుకెళ్లారు. ఇది ఖచ్చితంగా దొంగల పనే అని పోలీసులు భావిస్తున్నారు.



ఇటీవల అశోక్‌నగర్‌లో జరిగిన చోరీ ఘటనలో సీసీ కెమెరాలో కనిపిస్తున్న దుండగుడు

### అప్రమత్తతే శరణ్యం..

ప్రతి యేటా కామారెడ్డి జిల్లాకు దొంగల బెడద ఎక్కువే. జిల్లా మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులు కలిగి ఉండడంతో పాటు జాతీయ రహదారి, రైల్వే సౌకర్యాలు ఉన్నాయి. దీంతో ఇక్కడ చోరీలు చేసి తేలికగా తప్పించుకుని పారిపోవచ్చని ఇతర రాష్ట్రాలకు చెందిన దొంగల ముఠాలు తరచుగా వస్తుంటాయి. ప్రతి వేసవిలోనూ దొంగల బెడద తీవ్రంగా ఉంటుంది. తాళం వేసిన ఇళ్లు, ఆలయాలు, పాఠశాలలు, శివారు ప్రాంతాల్లోని నివాసాలను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్నారు. ఇటీవల జరిగిన చోరీలు గమనిస్తే మహారాష్ట్రకు చెందిన ముఠాలపనేనని అనుమానిస్తున్నారు. కాబట్టి ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, తాళం వేసి ఎటైనా వెళ్లే సమయంలో ఇంట్లో విలువైన వస్తువులు పెట్టకూడదని పోలీసులు చెబుతున్నారు.

### జాగ్రత్తలు తీసుకోవాలి



"దొంగతనాల నివారణ కోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి రోజు గస్తీ నిర్వహిస్తున్నాం. గ్రామాలకు వెళ్ళే వారు ఇండ్లలో విలువైన వస్తువులు ఉంచకండి. అనుమానస్పదంగా ఎవరైనా తిరిగితే వెంటనే సమాచారం ఇవ్వండి. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు పెట్టుకోవాలి. గ్రామాల్లో సైతం దొంగతనాల నివారణ చర్యలపై అవగాహన కల్పిస్తున్నాం.
– ప్రసాద్, ఎస్సై, దేవునిపల్లి

## సబ్ రిజిస్ట్రార్‌పై బదిలీ వేటు ?



సబ్ రిజిస్ట్రార్‌కు దండం పెడుతున్న ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబొద్దీన్ (ఫైల్)

సాక్షి, కామారెడ్డి : రిజిస్ట్రేషన్లకు కొర్రీలు పెట్టి డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారంటూ ఆరోపణలు ఎదుర్కొన్న కామారెడ్డి సబ్ రిజిస్ట్రార్ శ్రీలతపై బదిలీ వేటు పడనున్నట్లు తెలుస్తోంది. కామారెడ్డి పట్టణంతో పాటు సబ్‌రిజిస్ట్రార్ పరిధిలోని ఆయా మండలాల్లో రిజిస్ట్రేషన్లకు కొర్రీలు పెడుతూ ఇబ్బంది పెడుతున్నారంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇదే సమయంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఎంకే ముజీబొద్దీన్ ఆధ్వర్యంలో అధికార బీఆర్ఎస్ నాయకులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. కాగా కొందరు తనను ఇబ్బంది పెడుతున్నారంటూ సబ్ రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. అయితే కామారెడ్డి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి వ్యవహారంపై స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్దన్ ఇటీవల సీఎం కేసీఆర్‌ను కలిసినపుడు పిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. దీంతో సబ్ రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలో సబ్ రిజిస్ట్రార్‌పై బదిలీ వేటు పడనుంది.

## ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం



మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

• ప్రభుత్వ విప్ గంప, ఎంపీ బీబీ పాటిల్
• వీరాంజనేయ స్వామి ఆలయంలో ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న ఎంపీ బీబీపాటిల్

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవీ విహార్ వీరాంజనేయస్వామి దేవాలయం అభివృద్ధి కోసం ఎప్పుడు కట్టుబడి ఉంటామని అవసరమైన సహాయ సహకారాలు, నిధులు మంజూరు చేస్తామని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. శ్రీ వీరాంజనేయ స్వామి దేవతామూర్తి స్థిర ప్రతిష్ఠాపన ఆదివారం నిర్వహించారు. విప్ గోవర్ధన్‌తో పాటు జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఆలయ ప్రహరీ ఇతర అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా విప్‌తో పాటు ఎంపీ బీబీపాటిల్ మాట్లాడారు. ఉదయం బాలాంజనేయుడు, మధ్యాహ్నం యవ్వన ఆంజనేయుడు, సాయంత్రం జ్ఞాన ఆంజనేయుడుగా ఇక్కడి వీరాంజనేయ స్వామి దర్శనం ఇవ్వడం గొప్ప విషయమని భవిష్యత్తులో విశేష ప్రజాదారణ పొందుతుందని ఆకాంక్షించారు. కాలనీవాసుల విరాళాలతో చక్కని ఆలయం నిర్మించడంపై అభినందించారు. ఆదివారం పెద్ద హన్మాన్ జన్మదినోత్సవం కావడంతో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు నిట్టు వేణుగోపాల్‌రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుంబాల రవియాదవ్, డైరెక్టర్ కాసర్ల రవీందర్, కౌన్సిలర్లు కాసర్ల గోదావరి, పి.కృష్ణాజీరావు, ఆలయ కమిటీ ప్రతినిధులు భైరయ్య, మనోహర్‌రావు, కాసర్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జీరో షాడో డే



నీడ పడని పైప్

నవీపేట: 'జీరో షాడో డే' దృశ్యాన్ని ఆదివారం జిల్లా ప్రజలు తిలకించారు. నవీపేటలో ఆదివారం మధ్యాహ్నం 12.14 గంటలకు నీడ కనిపించలేదు. పలువురు ఆ సమయంలో ఎండలో నిల్చుని నీడను చెక్ చేసుకున్నారు. నీడ కనిపించకపోవడంతో ఆశ్చర్యానికి లోనయ్యారు. సూర్య కిరణాలు నిట్టనిలువుగా భూమిపై పడడంతో నీడ కనిపించలేదు. దీంతో చిన్నారులు ఎండలో నిలబడి ఫొటోలు దిగారు.



నవీపేటలో జీరో షాడో టైమ్‌లో ఎండలో నిల్చున్న పిల్లలు

## ఎండలు మరింత తీవ్రం..!



ఎండ తీవ్రతతో నిర్మానుష్యంగా మారిన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల రోడ్డు

• అత్యధికంగా డోంగ్లీలో 44.5 డిగ్రీలు
• తల్లడిల్లుతున్న జనం

సాక్షి, కామారెడ్డి : ఎండలు మరింత ముదిరాయి. జిల్లాలో ఆదివారం ఉష్ణోగ్రతలు భారీగా పెరిగాయి. డోంగ్లీ మండల కేంద్రంలో అత్యధికంగా 44.5 డిగ్రీలు నమోదైంది. బీర్కూరులో 42.3 డిగ్రీలు, కొల్లూరు, పుల్కల్, నస్రుల్లాబాద్‌లో 42 డిగ్రీలు, భిక్కనూరు, సర్వాపూర్‌లో 41.9 డిగ్రీలు, మక్దుంపూర్‌లో 41.6 డిగ్రీలు, మాచాపూర్‌లో 41.4 డిగ్రీలు, గాంధారిలో 41.3 డిగ్రీలు, హసన్‌పల్లిలో 41.1 డిగ్రీలు, రామారెడ్డిలో 41 డిగ్రీలు, బిచ్కుంద, బొమ్మదేవ్‌పల్లిలో 40.8 డిగ్రీలు, జుక్కల్‌లో 40.7 డిగ్రీలు, పిట్లంలో 40.6 డిగ్రీలు, మేనూర్‌లో 40.4 డిగ్రీలు నమోదయ్యాయి. జిల్లాలోని మిగితా మండలాల్లోనూ 38 డిగ్రీల నుంచి 40 డిగ్రీల వరకు నమోదయ్యాయి.

**బోసిపోయిన రోడ్లు..**

ఎండలు మండిపోతుండడంతో జనం తల్లడిల్లుతున్నారు. జిల్లా కేంద్రంలో ఎండలతో రోడ్లన్నీ బోసిపోయి కనిపించాయి. మధ్యాహ్నం పూట రోడ్లు నిర్మానుష్యంగా మారాయి. ఇళ్లల్లో వేడిగాలితో జనం ఇబ్బందులు పడ్డారు. నిరంతరాయంగా ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు తిరుగుతూనే ఉన్నాయి. నిజామాబాద్‌లోని ముప్కాల్ మండలంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45.1 డిగ్రీలుగా నమోదైంది.

# నెత్తుటి జ్ఞాపకం..!

• నాలుగు దశాబ్దాల క్రితం విద్యార్థి నేత హత్య
• నడిరోడ్డు మీద అందరూ చూస్తుండగా చిత్రహింసలు
• తీవ్ర గాయాలతో తనువు చాలించిన అమర్నాథ్ నర్సింహారెడ్డి
• అప్పట్లో ఉమ్మడి రాష్ట్రంలోనే సంచలనంగా మారిన సంఘటన
• సంఘటన జరిగి నేటితో 38 ఏళ్లు పూర్తి



అమర్నాథ్ నర్సింహారెడ్డి హత్య జరిగిన ప్రదేశం (సుభాష్ రోడ్డు)

సాక్షి, కామారెడ్డి : 1985 మే 15.. కామారెడ్డి పట్టణంలోని సుభాష్ విగ్రహం సాక్షిగా పట్టపగలు నడిరోడ్డు మీద ఓ యువకుడిని పోలీసులు చిత్రహింసలు గురిచేయగా తీవ్రగాయాలతో తనువు చాలించాడు. అప్పట్లో ఈ సంఘటన ఉమ్మడి రాష్ట్రంలోనే సంచలనం కలిగించింది. ఎందుకంటే చనిపోయిన యువకుడు పీపుల్స్‌వార్ అనుబంధ రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) ఆర్గనైజర్. ఆయన పేరు అమర్నాథ్ నర్సింహారెడ్డి. హత్యపై పౌరహక్కుల సంఘాలు జరిపిన నిజనిర్ధారణలో ఓ ప్రత్యక్ష సాక్షి అయిన మాంసం విక్రయించే వ్యక్తి ఇచ్చిన వాంగ్మూలం మేరకు అప్పటి విప్లవ రచయితల సంఘం నేత వరవరరావు 'కసాయి' పేరుతో రాసిన కవిత కూడా అప్పట్లో సంచలనమే. కసాయి కవితను అప్పటి పౌరహక్కుల నేత కే.బాలగోపాల్ ఇంగ్లీషులోకి అనువదించాడు. అది దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. దీన్ని బెంగాల్ రచయిత ఒకరు బెంగాలీ భాషలోకి అనువధించడమే గాక నాటికనూ రూపొందించి ప్రదర్శించారు. కాగా అమర్నాథ్ నర్సింహారెడ్డి హత్య జరిగి నేటికి (ఈనెల 15) 38 ఏళ్లు అవుతోంది. ఈ సందర్భంగా 'సాక్షి' ప్రత్యేక కథనం.

**ఎవరీ అమర్నాథ్ నర్సింహారెడ్డి..?**

సూర్యాపేట జిల్లా తిమ్మాపురం గ్రామానికి చెందిన అమర్నాథ్ నర్సింహారెడ్డి నల్గొండలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ (ఆర్ఎస్‌యూ) భావాలకు ఆకర్శితుడయ్యాడు. విషయం తెలిసిన ఆయన తల్లిదండ్రులు కామారెడ్డిలో విద్యాశాఖ అధికారిగా పనిచేస్తున్న మేనమామ దగ్గరకు పంపించారు. ఇక్కడకు వచ్చిన తరువాత కూడా అమర్నాథ్ నర్సింహారెడ్డి ఆర్ఎస్‌యూతో సంబంధాలు కొనసాగించాడు. ఉమ్మడి జిల్లాలో పీపుల్స్‌వార్‌కు నాయకత్వం వహిస్తున్న శీలం నరేశ్ అలియాస్ జగన్‌తో సంబంధాలు ఏర్పడ్డాయని తెలుస్తోంది. దీంతో ఉమ్మడి జిల్లాలో నక్సల్స్ కార్యకలాపాల విస్తరణలో భాగంగా విద్యార్థి ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించినట్టు చెబుతున్నారు.

**పౌర హక్కుల నేతల పోరాటం..**

జనం అందరూ చూస్తుండగానే అమర్నాథ్ నర్సింహారెడ్డిని పోలీసులు చిత్రహింసలు పెట్టారు. తీవ్ర గాయాలతో స్పృహతప్పడంతో ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే అమర్నాథ్ నర్సింహారెడ్డి చనిపోయినట్టు వైద్యులు వెల్లడించారు. ఈ సంఘటన మీద పౌరహక్కుల సంఘాల నిజనిర్ధారణ కమిటీలు కామారెడ్డికి చేరుకుని విచారణ జరిపాయి. మాంసం విక్రయిస్తున్న వ్యక్తి ఒకరు ఆ సంఘటనకు ప్రత్యక్ష సాక్షిగా నిజనిర్ధారణ కమిటీకి జరిగిన సంఘటనను వివరించారు. దీనిపై పౌరహక్కుల నేతలు చాలా కాలం పోరాటం చేశారు.

**ఈ సంఘటనపై 'కసాయి' కవిత**

నడి రోడ్డు మీద జరిగిన హత్యను ప్రత్యక్షంగా చూసిన మాంసం విక్రయదారుడు చెప్పిన మాటలు విన్న విప్లవ రచయిత వరవరరావు 'కసాయి' పేరుతో రాసిన కవిత అప్పట్లో సంచలనం కలిగించింది. మాంసం విక్రయదారుడి ఆవేదనను 'నేను కటిక వాణ్ని.. కసాయి వాణ్ని అంటారా.. పోనీ మీ ఇష్టం అనండి.. రోజూ జీవుల్ని చంపుతూనే ఉంటాను.. పోగులేసి అమ్ముతూనే ఉంటాను.. నెత్తురు కళ్ల చూడడం నాకు కొత్త కాదు.. కానీ కసాయితనమేమిటో మాత్రం ఆ రోజే కళ్లారా చూశాను.. నా కళ్లలో గూడు కట్టుకున్న భయంతో ఆ పసిబాలుడి నెత్తురు గడ్డ కట్టింది.. నా గొంతులోంచి పెగలని మాటలతో అతని స్వరం పిడచగట్టింది' అని కవితలో వివరించాడు. అంతేగాక 'ఈ చేతులతో జీవుల్ని చంపుతాను, మనసురెప్పుడు నెత్తురు అంటలేదు, కానీ ఆ రోజు నెత్తురు చిల్లింది రోడ్డు మీద కాదు నా గుండెల మీద, మీరా నెత్తురు కడుగుతారా ? నా హృదయంలోకి మీ మానవతా హస్తాన్ని దాచి మీలో ఎవరా బీభత్స దృశ్యం బరువు నుంచి నా మనసు తేలిక పరుస్తారు' అని ప్రశ్నిస్తాడు.

### బస్వాపూర్ ఎన్‌కౌంటర్‌తో..

ఉమ్మడి జిల్లాలో తొలి ఎన్‌కౌంటర్ జరిగింది భిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామ శివారులో 1985 మే 1న రాజనర్సు, రెడ్డిమల్లి బాబును పోలీసులు కాల్చిచంపారు. ఈ ఎన్‌కౌంటర్‌కు నక్సల్స్ ప్రతీకార చర్యలకూ పాల్పడ్డారని చెబుతారు. బస్వాపూర్ ఎన్‌కౌంటర్‌కు నిరసనగా 1985 మే15న నక్సల్స్ బంద్‌కు పిలుపునిచ్చారు. ఆ రోజు భిక్కనూరు ప్రాంతంలో తిరిగిన ఆర్ఎస్‌యూ నేత అమర్నాథ్ నర్సింహారెడ్డి కామారెడ్డి పట్టణంలో సైకిల్‌పై తిరుగుతూ దుకాణాలు మూయిస్తున్నాడు. సుభాష్‌రోడ్డులో ఓ వైన్స్ తెరిచి ఉండడం, అక్కడికి వెళ్లిన అమర్నాథ్ నర్సింహారెడ్డి షాప్ మూసి వేయించి వార్నింగ్ ఇచ్చాడు. అయితే సదరు దుకాణ యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అతన్ని పట్టుకున్నట్టు చెబుతారు.

### నేటికి 38 ఏళ్లు..

కామారెడ్డి పట్టణంలో విద్యార్థి నాయకుడు అమర్నాథ్ నర్సింహారెడ్డి హత్య జరిగి నేటికి ముప్పై ఎనిమిదేళ్లు అవుతోంది. అప్పట్లో రాష్ట్రంలో సంచలనం కలిగించిన ఈ సంఘటనను అప్పటి తరం వారు గుర్తు చేస్తుంటారు. అందరూ చూస్తుండగా అతి దారుణంగా చిత్ర హింసలకు గురిచేసి చంపారని చెబుతారు. అప్పటి విద్యార్థులు, మేధావులు, న్యాయవాదులతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉండేవని పేర్కొంటున్నారు. సమ సమాజం కోసం తన ప్రాణాలను వదిలిన అమర్నాథ్ నర్సింహారెడ్డిని ఆ సంఘటన గురించి తెలిసిన పలువురు 'సాక్షి'తో పంచుకున్నారు.

## క్లుప్తంగా

### వాహనాల తనిఖీ



సిరికొండ: మండల కేంద్రంలో ఆదివారం పోలీసు లు వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన ధృవప త్రాలు లేని వారికి ఎస్సై నర్సిం లు జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదా రులు హెల్మెట్ ధరించాలని, లైసెన్స్‌తో సహ అన్ని ధృవపత్రాలను కలిగి ఉండాలని ఎస్సై వాహనదారులకు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుంటా పాటిం చాలని తెలిపారు. మద్యం సేవించి వాహనా లను నడపొద్దన్నారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్ర మంలో సిబ్బంది మధుకర్, నరేష్, సాగర్ తదితరులు ఉన్నారు.

### వరి కోత మిషన్ డ్రైవర్‌పై దాడి

మాక్లూర్: ముందుగా తన వరి పొలమే కో యాలంటూ మండలంలోని బోర్గాం(కె) గ్రా మానికి చెందిన చేగంటి మల్లేష్ అనే రైతు ఆది వారం వరి కోత మిషన్ డ్రైవర్ హెమంత్‌తో వాదనకు దిగి దాడి చేశాడు. ఈమేరకు బాధి తుడు మాక్లూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశా రు. వివరాలు ఇలా.. బోర్గాం (కె) శివారులో హెమంత్ వరి కోతలు కోస్తుండగా.. చేగంటి మల్లేష్ తన వరి పొలం కోయాలన్నాడు. నీ పొలం తర్వాత కోస్తానని డ్రైవర్ చెప్పడంతో అతడు కోత మిషన్‌కు అడ్డువచ్చాడు. ఈక్రమం లో ఇరువురికి వాగ్వాదం జరుగగా డ్రైవర్ హెమంత్‌ను మల్లేష్ కర్రతో బాధాడు. ఈమే రకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

### యువకుడి అదృశ్యం



షేక్ అజ్మత్

ఖలీల్‌వాడి: నగరం లోని ఆటోనగర్ సీఎం రోడ్డుకు చెందిన షేక్ అజ్మత్ (32) అదృశ్య మైనట్లు ఎస్సై సాయి కుమార్ గౌడ్ ఆదివా రం తెలిపారు. ఈ నెల 12న షేక్ అజ్మత్ తన బామ్మర్దులతో గొడవపడి, ఇంట్లో నుంచి వెళ్లి పోయారు. ఇప్పటికీ ఇంటికి తిరగి రాలేదు. బంధువులు, చుట్టుపక్కల ఎంత వెతికిన అత డి ఆచూకీ లభించలేదు. అజ్మత్ కుటుంబస భ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలి పారు.

**నగరంలో వివాహిత..**

ఖలీల్‌వాడి: నగరంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు వచ్చిన ఓ వివాహిత అదృశ్యమై నట్లు ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు ఆదివారం తెలిపారు. వివరాలు ఇలా.. కోటగిరి మం డలం దోమలెడ్కి గ్రామానికి చెందిన గొల్ల సుజాత జీజీహెచ్ హాస్పిటల్ వచ్చి, ఈ నెల 14న ఆస్పత్రి నుంచి వెళ్లినట్లు తెలిపారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎంద వెతికినా ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె కుటుంబస భ్యులు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

### అనుమానాస్పదస్థితిలో వృద్ధుడి మృతి

ఎల్లారెడ్డి: పట్టణంలో జాడే తుకారాం (75) అనే వృద్ధుడు ఆదివారం సాయంత్రం అనుమా నాస్పదస్థితిలో మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. వివరాలు ఇలా.. ఎల్లారెడ్డికి చెందిన జాడే తుకారాం ఆదివారం అనుమానాస్పదం గా మృతి చెందడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. డీఎస్పీ శ్రీనివా సులు, సీఐ శ్రీనివాస్, ఎస్సై గణే షలు వచ్చి ఘటన స్థలాన్ని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్‌తో పరిశీలించాలని డీఎస్పీ సూచించడంతో అధికారులు కామారెడ్డి నుంచి డాగ్ స్క్వాడ్‌ను రప్పిస్తున్నట్లు సమాచారం. ఆస్తి తగాదాలే మృ తుడి హత్యకు కారణమైనట్లు స్థానికులు అను మానం వ్యక్తం చేస్తున్నారు. వివరాలు తెలి యాల్సి ఉంది.

# మూణ్నాళ్ల ముచ్చటేనా?

- హైవే విస్తరణ పనులతో మోర్తాడ్, కమ్మర్‌పల్లిలోని సెంట్రల్ లైటింగ్‌ను తొలగించే అవకాశం
- అదే జరిగితే రూ.10 కోట్ల ప్రజాధనం వృథా!



మోర్తాడ్‌లో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్



కమ్మర్‌పల్లిలో..

మోర్తాడ్(బాల్కొండ): జాతీయ రహదారిని అనుకుని ఉన్న గ్రామాల్లో రాత్రిపూట విద్యుత్ వెలు గులను ప్రసరింప చేయడానికి నిర్మించిన సెంట్రల్ లైటింగ్ మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోనుంది. జాతీయ రహదారి 63ను నాలుగు లేన్ల రోడ్డుగా విస్తరించడానికి కేంద్రం రంగం సిద్ధం చేస్తుండటం తో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన సెం ట్రల్ లైటింగ్‌కు ముప్పు వాటిల్లే ప్రమాదం ఏర్పడిం ది. అదేగాని జరిగితే సెంట్రల్ లైటింగ్ కోసం ఖర్చు చేసిన రూ.10 కోట్ల నిధులు బూడిదలో పోసిన పన్నీరే కానుంది.

**బైపాస్ నిర్మిస్తేనే..**

మోర్తాడ్, కమ్మర్‌పల్లి మీదుగా వెళుతున్న జాతీయ రహదారిపై రెండు చోట్ల రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. మోర్తాడ్‌లో రెండు నెలల కింద సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. కమ్మర్‌పల్లిలో సెంట్రల్ లైటింగ్ పనులు చివరి దశకు చేరుకోవడంతో త్వరలోనే ఆరంభించే పనిలో నేతలు నిమగ్నమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నుంచి సెంట్రల్ లైటింగ్‌కు నిధులు మం జూరు చేసి, పనులు చేపట్టగా కేంద్రం మాత్రం గుట్టుచప్పుడు కాకుండా జాతీయ రహదారి విస్తర ణకు చర్యలను వేగంగా కొనసాగిస్తుంది. గ్రామాల మీదుగా ఉన్న రోడ్డును విస్తరించకుండా బైపాస్ మార్గం వేస్తే సెంట్రల్ లైటింగ్‌కు ఎలాంటి నష్టం వాటిల్లదు. ఒక వేళ ఉన్న రోడ్డునే విస్తరిస్తే మాత్రం సెంట్రల్ లైటింగ్ వెలుగులు ఎక్కువ కాలం ప్రసరిం చే అవకాశం లేదు.

**సమన్వయం కరువై...**

జాతీయ రహదారిని విస్తరించే విషయమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం లోపించిం దనే అభిప్రాయం వ్యక్తమైతుంది. జాతీయ రహదారి విస్తరణ పనులు మొదలుకానున్నాయని రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసి ఉంటే సెంట్రల్ లైటింగ్ కోసం రూ. కోట్ల సొమ్ము ఖర్చు పెట్టేవారు కాదనే వాదన వినిపిస్తోంది. కేంద్రం జాతీయ రహదారుల విస్తరణ విషయంలో తన పని తాను చేసుకుంటూ పోతుండటం, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖకు ఎలాం టి సమాచారం ఇవ్వకపోవడం చూస్తుంటే రెండు ప్రభుత్వాల మధ్య సమన్వయ లోపం ఉందని స్పష్ట మైతుంది. బాల్కొండ నియోజకవర్గానికి ప్రాతి నిధ్యం వహిస్తున్న ప్రశాంత్‌రెడ్డి రాష్ట్ర రోడ్లు భవ నాల శాఖకు నేతృత్వం వహిస్తుండటం విశేషం. కేం ద్ర రహదారుల శాఖ, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖల అవగాహన లోపంతో రూ. కోట్లాది ప్రజాధనం వృ ధా అవుతుందని వెల్లడవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బైపాస్ రోడ్డును నిర్మించేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకవస్తేనే సెంట్రల్ లైటింగ్ కోసం ఖర్చు చేసిన సొమ్ముకు ప్రయోజనం దక్కుతుందని పలువురు సూచిస్తున్నారు. జాతీయ రహదారి విస్త రణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా స్పం దిస్తుందో వేచి చూడాలి.

# నిఘా నీడలో ‘పల్లెలు’

- గ్రామాభివృద్ధి నిధులతో సీసీ కెమెరాల ఏర్పాటు
- అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట
- ఫలిస్తున్న పోలీసుల ప్రచారం




రెంజల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి సీపీ (ఫైల్)

రెంజల్(బోధన్): ఒకప్పుడు దొంగతనాలు, దోపిడీలు జరిగితే నిందితుల ఆచూకీ తెలుసుకునేం దుకు పోలీసులకు తలకుమించిన పనయ్యేది. రోజుల తరబడి విచారణలు చేసి, నిందితులను గుర్తించి కేసులు నమోదు చేసేవారు. మారుతున్న కాలంతోపాటు పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం అం దుబాటులోకి రావడంతో.. సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడుతున్నాయి. నిందితులను పట్టించ డంలో సీసీ కెమెరాలు కీలకపాత్ర వహిస్తూ.. కేసుల ఛేదనలో పోలీసులకు పనిభారం తగ్గిస్తున్నాయి. ఎక్కడ క్రైం జరిగినా పల్లెలు, పట్టణాల్లో విస్తరించిన నిఘా నేత్రాల ద్వార ఛేదించి నిందితులను గం టల్లో పట్టుకుంటున్న సందర్భాలున్నాయి. ఈక్రమంలో బోధన్ డివిజన్ పరిధిలో నేరాల నియంత్రణకు పోలీసులు ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు విస్తృతంగా అవగాహణ కల్పిస్తు సత్ఫలితాలను సాధిస్తున్నారు. పలు గ్రామాల్లో వీడీసీల ఆధ్వర్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

**‘పోలీసు కళాజాత’ ద్వారా ప్రచారం..**

సీసీ కెమెరాల ఆవశ్యకతపై స్థానిక పోలీసులతో పాటు పోలీసు కళాబృందాల ద్వార చేస్తున్న ప్రచారం ఫలాతాన్ని ఇస్తోంది. నిఘా నీడలో పల్లెలు ముందుకు కెళ్తున్నాయి. నేరాల నియంత్రణలో కీల కంగా పని చేసే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుం టున్నారు. గ్రామాభివృద్ధి కమిటీల ద్వార సీసీ కెమె రాలను కొనుగోలు చేసి గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద బిగిస్తున్నారు. ఇటీవల నిఘానేత్రాల సాయం తో పోలీసులు అనేక కేసులను ఛేదించి అక్రమ కార్యకలాపాలకు చెక్ పెడుతున్నారు. బోధన్ పోలీస్ సర్కిల్ పరిధిలో జరిగిన హత్యలు, చైన్‌స్నా చింగ్, రహదారి దోపిడి, పశువుల అక్రమ రవాణ వంటి కీలక కేసులను సీసీ కెమెరాల ద్వార గుర్తించి నిందితులను పట్టుకున్నారు.

**దాతలు ముందుకు రావాలి..**



గ్రామాల్లో సీసీ కెమెరాల ఏ ర్పాటుకు దాతలు స్వచ్ఛందం గా ముందుకురావాలి. వ్యాపా ర సముదాయాలు, పరిశ్రమ ల వద్ద సొంతంగా సీసీ కెమె రా లను ఏర్పాటు చేసుకోవాలి. మిగిలిన గ్రామా లపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సీసీ కెమెరాల ఏర్పాటు వంద శాతం పూర్తయ్యేలా చేస్తాం. నేర రహిత మం డలంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

–పండ్ల సాయన్న, ఎస్సై, రెంజల్

# పెద్దమ్మ దేవాలయం స్థలం మాదే




మాట్లాడుతున్న రామన్నపేట్ ముదిరాజ్ వర్గీయులు

**రామన్నపేట్ ముదిరాజ్‌ల స్పష్టీకరణ**

వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ గ్రామంలో పెద్దమ్మ దేవాలయం స్థలంలో ఎనభై ఏళ్లుగా కబ్జాలో ఉన్నామని, అక్కడ అసాంఘీక కార్యక్ర మాలు నిరోధించినందుకే తమను గ్రామస్తులు వెలి వేసారని స్థానిక ముదిరాజ్‌లు పేర్కొంటున్నారు. గ్రామంలో వారిపై ఉన్న సాంఘిక బహిష్కరణపై ముదిరాజ్ కుటుంబాలు ఆదివారం మీడియాతో మాట్లాడారు. వీడీసీ వారు తమపై బహిష్కరణ లేదని బాహాటంగా ప్రకటిస్తూ అంతర్గతంగా కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 530 సర్వేనంబరులో 5ఎకరాల 30గుంటల భూమిలో 1941నుంచి కబ్జాలో ఉన్నామని, రికార్డు పరంగా కాస్తు కాలంలో తమ పేరు కొనసాగుతూ వస్తోంద న్నారు. దాంతో చాలా ఏళ్లుగా తమ కులదైవమైన పెద్దమ్మ ఆలయం నిర్మించుకొని పూజలు నిర్వహి స్తున్నామన్నారు. కొన్నేళ్లుగా అక్కడ గంజాయి సేవించడం, వ్యభిచారం నిర్వహించడం వంటివి జరుతున్నాయని, వాటిని నిరోధించి ఆలంయం పవిత్రతను కాపాడడానికి స్థలాన్ని సర్వే చేయించి నట్లు చెప్పారు. గ్రామంలో కేవలం పెద్దమ్మ దేవా లయానికే ప్రభుత్వ స్థలం లేదని, ఇతర కుల సం ఘాల దేవుళ్లకు గ్రామంలో వివిధ చోట్ల సుమారు 40 ఎకరాల స్థలాన్ని గ్రామస్తులు ఆక్రమించుకు న్నారని పేర్కొన్నారు. పెద్దమ్మ దేవాలయం స్థలం పై రికార్డు పరంగా తమకే హక్కు ఉందని చెప్పారు. గ్రామంలో వీడీసీ లేదన్నప్పుడు వాగులో ఇసుక రవాణా కోసం వీడీసీ పేరుపై చిట్టీలు ఎందుకు ఇస్తున్నారని ప్రశ్నించారు. అధికారులు వీటన్నిం టిని తెలుసుకొని తమపై ఉన్న సాంఘిక బహి ష్కరణ ఎత్తివేయించాలని, పెద్దమ్మ ఆలయం స్థలం అధికారికంగా తమకే చెందుతుందని స్పష్టం చేయాలని వారు కోరారు.


# అ‘పూర్వ’ విద్యార్థుల సమ్మేళనం



నవీపేట జెడ్పీహెచ్‌ఎస్ 1990-91 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థులు



హసాకొత్తూర్ జెడ్పీహెచ్‌ఎస్ 1996-97 బ్యాచ్ ఎస్సెస్సీ విద్యార్థులు



దోమకొండలోని శ్రీనవభారతి విద్యాలయం 1994-95 బ్యాచ్ ఏడో తరగతి విద్యార్థులు

నవీపేట/కమ్మర్‌పల్లి: దోమకొండ:నవీపేట మం డల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990–91లో విద్య అభ్యసించిన పదోతరగతి విద్యార్థులు 31ఏళ్ల తరువాత ఆదివారం కలు సుకొని మురిసిపోయారు. పూర్వ విద్యార్థుల ఆత్మీ య సమ్మేళనం కార్యక్రమం నిర్వహించి ఆనాటి ఉపాధ్యాయులను ఆహ్వానించి, సన్మానించారు. విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకు న్నారు. కమ్మర్‌పల్లి మండలం హసాకొత్తూర్ జె డ్పీహెచ్‌ఎస్ 1996–97 బ్యాచ్ పదో తరగతి పూ ర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించా రు. ఆనాటి ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మా నించారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశా రు. అలాగే దోమకొండలోని శ్రీనవభారతి విద్యా లయం 7వ తరగతి 1994–95 విద్యార్థులు ఆత్మీ య సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి గురువుల ను కార్యక్రమానికి ఆహ్వానించి, సన్మానించారు.

### పేకాడుతున్న ఏడుగురి అరెస్టు

సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు చౌరస్తా వద్ద పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకున్నట్లు ఎస్సై నర్సింలు ఆదివారం తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడి చేయ గా.. పేకాట ఆడుతున్న ఏడుగురిని పట్టుకుని, వారి వద్ద నుంచి రూ. 6500 నగదును స్వాధీనం చేసు కొని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## క్రైం కార్నర్

# అదుపుతప్పి చెట్టును ఢీకొన్న బైక్

- ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషమం



జంగం భాను (ఫైల్)

లింగంపేట(ఎల్లారెడ్డి): తన స్నేహితుడు చాలా రోజులకు హైదరాబాదు నుంచి వస్తున్నాడని రిసీవ్ చేసుకోని సొంతూ రుకు తీసుకువస్తుండగా మార్గమధ్యలో రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబలించింది. గ్రామస్తులు, పోలీ సులు తెలిపిన వివరాలు ఇలా.. మండలంలోని నల్లమడుగు గ్రామానికి చెం దిన జంగం భాను(25), బైండ్ల వంశీ ఇద్దరు ప్రాణ స్నేహితులు. భాను హైదరాబాదులోని పెట్రోలు బంకుతోపాటు పెట్రోలు ట్యాంకరు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం హైదరాబాదు నుంచి స్వగ్రామానికి బయలుదేరగా.. ఎల్లారెడ్డిలోని నల్లమడుగు చౌరస్తా వద్ద అతడిని, వంశీ బైక్‌పై ఎక్కించుకొని స్వగ్రామానికి తీసుకువస్తున్నాడు. మార్గమధ్యలో దొంగల మర్రి సమీపంలో వీరి బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొంది. ఈఘ టనలో భాను అక్కడికక్కడే మృతి చెందగా, వంశీకి తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలిం చారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరు స్నేహితుల్లో ఒకరు మృతి చెం దగా, ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో గ్రామం లో విషాదఛ్ఛాయలు అలుముకున్నాయి.

**సైకిల్‌ను ఢీకొన్న లారీ: వృద్ధుడి మృతి**


బోధన్‌టౌన్(బోధన్): బోధన్ పట్టణ శివారులోని రహదారిపై సైకిల్‌ను ఓ లారీ వెనకనుంచి వచ్చిఢీకొ నడంతో ఓ వృద్ధుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. బోధన్ మండలంలోని కొప్పర్తి గ్రామానికి చెందిన మండవ కృష్ణ (65) ఆదివారం పట్టణానికి వచ్చి సరుకులు తీసుకొని ఇంటికి బయలుదేరాడు. పట్టణ శివారులో ఇతడి సైకిల్‌ను వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టింది. ఈప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలై, మృతిచెం దాడు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని, వివ రాలు సేకరించారు. మృత దేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామని సీఐ ప్రేమ్‌కుమార్ తెలి పారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

**విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న కారు**



రాజంపేట: ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయిన ఓ కారు అదుపుతప్పి రాజంపేట రోడ్డుపక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. వివరాలు ఇలా.. బస్వన్నపల్లి గ్రామనికి చెందిన గడ్డం ధర్మవిజయ్‌రెడ్డి ఆదివారం తన కారులో కామారెడ్డి నుంచి బస్వన్నపల్లి గ్రామానికి బయలు దేరాడు. రాజంపేట సాయిబాబా ఆలయ సమీపం లో వేరే వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయే క్రమం లో కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొట్టింది. కారులోని ఎమర్జెన్సీ బెలూన్స్ ఓపెన్ కావడంతో అతడికి ప్రాణాపాయం తప్పింది. ఘటనా స్థలానికి పోలీ సులు చేరుకుని పంచనామా నిర్వహించి బాధి తున్ని కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# ట్రావెల్స్ చాటున వీసా దందా



ఈ ఫోటోలోనిపిస్తున్న వ్యక్తి పేరు కాసర్ల తిరుపతి గత ఏడాది ఓ ట్రావెల్స్‌ను ఉపాధి కోసం దుబాయ్ పం పాలని సంప్రదించాడు. దీంతో ఫస్ట్ మెడికల్ టెస్ట్ చేయించుకోవాలని చెప్పి, రూ.6000 ఖర్చుపెట్టి టెస్ట్ చేయించారు. ఈ రూ.6000లో కూడా ట్రావెల్స్ నిర్వాహకులకు వాటా ఉం టుందని సమాచారం. మెడికల్ టెస్ట్ వ్యాలిడిటీ మూడు నెలలు ఉంటుంది. ఈ మూడు నెలల్లో తిరుపతికి ట్రావెల్స్ వారు వీసా ఇప్పించలే కపోయారు. అప్పటికే రూ.30వేలు అడ్వాన్సు కింద ట్రావెల్స్ నిర్వాహకులు తిరుపతి నుంచి తీసుకున్నారు. మెడికల్ టెస్ట్ గడువు దాటిపోవ డంతో మరోమారు టెస్ట్ చేయించారు. అయినా వీసా రాకపోవడంతో అడ్వాన్సు ఇవ్వాలని ట్రావెల్స్ చుట్టూ తిరిగాడు. మూడు విడతల్లో వారు తిరిగి ఇచ్చేశారు. కానీ అప్పటికే రూ.12000 మెడికల్ టెస్టుల కోసం తిరుపతి ఖర్చు పెట్టగా రూ.30వేలకు మిత్తి పెరిగింది. దీంతో అతడు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొ న్నాడు. ఇలా జిల్లాలో అనేక మంది అంతట ట్రావెల్స్ నిర్వాహకుల చేతిలో మోసాలకు గురవుతున్నారు.

- మెడికల్ టెస్టులు, నకిలీ వీసాల మోసాలు చేస్తున్న ఏజెంట్లు

రామారెడ్డి: ఇక్కడ జిరాక్స్ తీయబడును, ట్రై న్, బస్ విమాన, టికెట్లు బుక్ చేయబడును, పా న్ కార్డు ఇతర సేవలు లభించును అనే పేరుతో ఊరురా ట్రావెల్స్‌లు వెలుస్తున్నాయి. కానీ ని ర్వాహకులు గల్ఫ్ దందే లక్ష్యంగా ట్రావెల్స్‌ను ఏ ర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఆయా ట్రావెల్స్ కు ఎలాంటి అనుమతులు లేకున్నా, అన్ని అను మతులు ఉన్నాయని కంపెనీ నుంచి పంపిస్తున్నా మంటూ దందా కొనసాగిస్తున్నారు. రూ.70 వేల నుంచి లక్ష వరకు వసూలు చేస్తూ ఏజెంట్లు, మోసాలకు పాల్పడుతున్నారు. ఇలా జిల్లాలో అనేక మంది అమాయకుల నుంచి నిర్వాహకులు అందిన కాడికి దండుకుంటున్నారు. ఒకప్పుడు పట్టణ ప్రాంతాలకే పరిమితమైన వీసా దందా ప్రస్తుతం ట్రావెల్స్ పేరుతో గ్రామాలలో యథే చ్ఛగా నడిపిస్తున్నారు.

**ఏజెంట్ వ్యవస్థ...**

అమాయకపు కూలీలు, రైతుల బలహీనతను ఆధారం చేసుకొని పుట్టగొడుగుల్లా ట్రావెల్స్ కం పెనీలు పుట్టుకొచ్చాయి. నకిలీ ఏజెంట్లు కమీషన్ల మీద వ్యక్తులను కంపెనీలకు అమ్ముకునేవారు. చాలా మంది ఏజెంట్లు వ్యక్తి వద్ద పాస్‌పోర్టు, అడ్వాన్సు తీసుకునేవారు. నెలలో పంపిస్తామని సంవత్సరాలు గడిపేవారు. ఒకవేళ పంపకపోతే పాస్‌పోర్టులను ఇచ్చేవారు. ఇలాంటి ఘటనలు తరుచుగా జరుగుతున్నాయి.

**విజిట్ వీసాతో ఇబ్బందులు..**

బోగస్ వీసా మీదనో గ్రూపు వీసా మీదనో, విజి టింగ్ వీసా మీదనో గల్ఫ్ వెళ్లిన వారికి అక్కడ ఉ పాధి దొరకదు. కంపెనీ జీతం సరిగా ఇవ్వకుండ నో, లేక మధ్యలోనే కంపెనీ మూత పడితేనో ఇం టికి వెళ్లడం ఇష్టంలేనివారు దొంగచాటుగా ఏదో పని చేసుకొని బతుకుతారు. పొరపాటునా అక్క డి పోలీసులకు దొరికితే జైలుపాలే. ఇప్పుడు ఇ లాంటి వ్యక్తులు తెలంగాణ జిల్లాల నుంచి గల్ఫ్ జైళ్లలో నాలుగు లక్షల మంది ఉన్నట్లు అంచనా. అందులో అత్యధికంగా కరీంనగర్, నిజామాబా ద్ జిల్లా వాసులే. జిల్లాలో ఏ గ్రామంలో చూసిన ట్రావెల్స్ దర్శనం ఇస్తున్నాయి. దీనిపై ఎస్పీ శ్రీని వాస్‌రెడ్డిని ‘సాక్షి’ వివరణ కోరాగా, చట్టవిరుద్ధం గా వీసా దందా కొనసాగిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.

### చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రాజంపేట: మండలంలో గత శుక్రవారం రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ వ్యక్తి ఆదివారం ఆస్పత్రిలో చికిత్స పొం దుతూ మృతిచెందాడు. ఏఎస్సై రఘు తెలిపిన వివరాలు ఇలా.. దంతెపల్లి గ్రామానికి చాకలి బాలరాజు గత శుక్ర వారం బైక్‌పై వెళ్తుండగా బోరుగడ్డ ప్రాంతంలో బైకు అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ఈఘటనలో అతడికి తీవ్ర గాయా లయ్యాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని అతడిని చికిత్స నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆస్పత్రికి తరలించగా, అక్కడినుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆదివారం చికిత్స పొందుతూ బాలరాజు మరణించినట్లు ఏఎస్సై తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలి పారు.

**ఆత్మహత్యకు యత్నించిన వ్యక్తి..**

ఖలీల్‌వాడి: నగరంలోని నుస్రుద్‌నగర్‌లో ఓవ్యక్తి మద్యం తాగవద్దన్నందుకు గుళికల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా.. చికిత్సపొందుతూ మృతిచెందాడు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా.. నుస్రుద్‌నగర్‌కు చెందిన యూసు ఫ్‌ఖాన్ (52) తాగుడుకు బానిస కావడంతో కుటుంబస భ్యులు మద్యం తాగవద్దన్నారు. దీంతో శనివారం రాత్రి అతడు గుళికల మందు తాగాడు. వెంటనే అతడిని చికిత్సని మిత్తం కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి కొడుకు ఇమ్రాన్‌ఖాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

### విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

ఎల్లారెడ్డిరూరల్(ఎల్లారెడ్డి): విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి చెందిన ఘటన మండలంలోని తిమ్మారెడ్డి తండాలో ఆదివారం చోటుచే సుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా.. తండాలోని విస్లావత్ నాయక్‌కు చెందిన ఎద్దు మేత మేస్తుండగా దగ్గరలోని ట్రాన్స్‌ఫార్మర్‌కు ఉన్న విద్యుత్ తీగలు తగిలి షాక్‌తో మృతి చెం దింది. మృతిచెందిన ఎద్దు విలువ సుమారు రూ.60వేలు ఉం టుందని బాధితుడు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు స్పం దించి నష్ట పరిహారం అందేలా చూడాలని బాధితుడు కోరాడు.

**ఎడపల్లిలో పాడి గేదెలు..**



మృతి చెందిన గేదెలు

ఎడపల్లి: మండలం లోని ఠానాకలాన్ గ్రామ శివారులో పం ట భూముల్లో ఆది వారం విద్యుత్ షాక్ తగిలి గ్రామంలోని గులాంకు చెందిన రెండు పాడి గేదెలు మృతి చెందాయి. గ్రామ శివారులోని వరి కోతలు చేసిన పంటపొలాలకు గేదె లను కాపరి తీసుకువెళ్లాడు. పంట పొలాల్లో విద్యుత్ స్తంభం విరిగిపడటంతో పొలాలకు వెళ్లిన రెండు గేదెలు విద్యుత్‌షాక్‌తో అక్కడిక్కడే మృతి చెందాయి. ఓ గేదె స్పృహ కోల్పోయి, మళ్లీ లేచి వెళ్లిపోయింది. మృతిచెందిన గేదెల విలువ సుమారు రూ. లక్ష వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. విద్యుత్‌శాఖ అధికారులు ఆర్థికసాయం అందించాలని కోరారు.

# చైన్‌స్నాచింగ్ కేసులో ఇద్దరి అరెస్ట్



నిందితులతో టౌన్ సీఐ వెంకటనారాయణ, ఎస్సైలు సందీప్ తదితరులు

ఖలీల్‌వాడి: నగరంలో ఈనెల 12న జరిగిన చైన్ స్నాచింగ్‌తోపాటు సెల్‌ఫోన్ అపహరణ ఘటనలో ఇద్దరి నిందితులను అరెస్టు చేసినట్లు టౌన్ సీఐ వెం కటనారాయణ తెలిపారు. నగరంలోని నాలుగో టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడిం చారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన పసులది చంద్రశేఖర్ వినాయక్‌నగర్‌లో ఉంటున్నారు. అలాగే వినాయక్ నగర్‌కు చెందిన బోడికల తేజ నాగారంలో ఉంటు న్నారు. ఇరువురు కలిసి ఈనెల 12న దొంగతనం చేద్దామని బైక్‌పై తిరుగుతూ.. హౌజింగ్ బోర్డు అమరవీరుల పార్క్ వద్ద ఒంటరిగా వెళ్తున్న మహిళ మెడలో నుంచి ఒక చైన్ (రోల్డ్ గోల్డ్), ఆమె చేతిలో నుంచి సెల్‌ఫోన్‌ను చోరీ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. సీసీ ఫుటేజీల ద్వారా నిందితులను పట్టుకున్నామ న్నారు. వారి నుంచి రోల్డ్ గోల్డ్ చైను, సెల్‌ఫోన్, బైక్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.